# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 315 :: హైదరాబాద్ 17-12-1960 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు



101139


**నదీజలాలసమస్యపై మహారాష్ట్ర అసెంబ్లీచర్చ**

నాగపూర్, డిసెం 16: కృష్ణా, గోదావరి జలాల వివాదపు విషయమై 1951 ఒప్పందాన్ని "యీ రాష్ట్రపు న్యాయమైన కోర్కెలను పరిగణించి" పునఃపరిశీలించాలని కోరే అధికార తీర్మానంపై చర్చను మహారాష్ట్ర శాసనసభ నేడు ప్రారంభించింది. మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మంత్రి శ్రీ యస్.వి. చ్యవన్ తీర్మానాన్ని ప్రతిపాదించి" నేను చెప్పేదేమీలేదు" అని కూర్చున్నారు. ప్రతిపక్ష నాయకుడు ఆర్.డి. భండారె చర్చను ప్రారంభిస్తూ పునఃపరిశీలన చాల అవసరమనీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉద్రిక్తత్ని రెచ్చగొట్టరు, యీ సమస్య పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు. న్యాయకోర్టన్నీ నిండిపోయినవి.


**గొప్పవేలం అమ్మెడము**

బాలాయ్ గూడలో హాసుమాన్ గుడివద్ద సికింద్రాబాద్ పైగల ఇల్లు నం. 3-5-496 నుంచి 3-5-501 వరకును మరియు 6 మార్కీలు గలదీనున్నట్టి దానిని 19-12-1960 ఆదివారము ఉ॥ 10 గం॥ నుదివేలంలో వెళ్ళియించ బడును. రిజిస్ట్రీ అయిన వెంటనే ఇల్లు పూర్తిగా స్వాధీనము చేయబడును.

ఆంధ్రజనత ఆక్షనీర్స్

సుల్తాన్‌బజార్, బషీరాబాద్ రోడ్

నెం. 4-2-92 హైదరాబాద్


# మరో నలుగుర్ని చేర్చుకోవడంద్వారా త్వరలో మంత్రివర్గ విస్తరణ

డిసెంబర్ 16 వ తేదీన హైద్రాబాదులో జరిగిన జాతీయపాడుపు రాష్ట్ర సలహాసంఘ సమావేశంలో పాడుపు పథకానికి విలువయిన సేవ చేసిన సిద్ధవుత్ పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డికి అభినందన పత్రం అందజేయబడినప్పటి ఫొటో.

## రాజధానిలోని వంతెనల విస్తరణ

### అధిక రద్దీ దృష్ట్యా అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రభుత్వానికి కార్పొరేషన్ అభ్యర్థన

హైద్రాబాదు, డిసెం 16

నగరంలోని ముఖ్యమయిన వంతెనల విస్తరణ పనికి అధిక ప్రాధాన్యం యివ్వాలని హయిద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడు రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

నారాయణగూడ, ముస్లింజంగ్, చాదర్‌ఘాట్, పురానాపూల్, హిమాయత్‌నగర్ వంతెనల్ని అక్కడి అధిక రద్దీ దృష్ట్యా విస్తరింపజేయాలని ఒక తీర్మానంలో కార్పొరేషన్ పేర్కొన్నది.

సెక్రటేరియట్ భవన నిర్మాణానికై ప్రభుత్వం స్వాధీనపర్చుకొన్న గాంధీభవనం వెనుక భూమిని పండ్ల మార్కెట్ నిర్మాణానికై తమకివ్వాలని కార్పొరేషను ప్రభుత్వాన్ని కోరుతున్నది.

హైద్రాబాదు, సికింద్రాబాదుల లోని నగరాభివృద్ధి బోర్డుపనుల్ని తమకివ్వాలని కూడా కార్పొరేషను కోరింది.

జాతీయ మునిసిపల్ పార్కుగా అభివృద్ధి చేయడానికి గాను హుసేన్ సాగర్ టాంక్‌బండ్ క్రింది స్థలాన్ని యివ్వాలనికూడా కార్పొరేషను ప్రభుత్వాన్ని కోరింది.

(ఎ.ఎస్.ఎస్.)

## బెరుబారి మార్పిడికి పార్లమెంటు భవనం ముందు వ్యతిరేక ప్రదర్శనలు

కొత్తఢిల్లీ, డిసెం 16

బెరుబారి ప్రాంతాన్ని పాకిస్థాన్‌కు మార్పిడి చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ వేళ పార్లమెంటుభవనముందు భారతీయ జనసంఘానికి సంబంధించిన 500 మందికి పైగా వలంటీర్లు ప్రదర్శనలు జరిపారు.

"బెరుబారి ఇండియాలో భాగము, దేహూరీ ఆస్తి కాదు" అని యీప్రదర్శకులు నినాదాలు చేస్తూ ఊరేగింపు కూడా జరిపారు. ప్రదర్శకుల్ని పార్లమెంటు భవనానికి 2 ఫర్లాంగులదూరములో ఆపివేశారు.

"ప్రధాని జీ! భారత రాజ్యాంగ పాలిత్రాన్ని కాపాడుతామని మీరు వాగ్దానం చేసిఉన్నారు. నూన్ కు చేసిన విచ్చి వాగ్దానాలకోసం రాజ్యాంగాన్ని అవమాన పరచకండి" అని వ్రాయబడిన ప్లాకార్డులనుకూడా వీరు ప్రదర్శించారు.

ఈ ప్రదర్శకుల సమావేశములో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు బి. దాస్ గుప్త, అరవింద ఘోసాల్, బ్రిజ్ నారాయణ వ్రిజేష్, ప్రకాశవీర శాస్త్రి, ఎ. బి. వాజపేయీ తాము బెరుబారిమార్పిడి బిల్లును పార్లమెంటులో వ్యతిరేకిస్తామని ప్రకటించారు.

## స్టేట్ బ్యాంకు యిచ్చు ఋణాలకు ప్రభుత్వ హామీ

హైద్రాబాద్, డిసెం 16

రాష్ట్రమంత్రిమండలి మూడు సహకార బ్యాంకులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యివ్వనున్న ఋణాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూచీ హామీ యిచ్చుటకు నేడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించబడినది.

ఒక సంవత్సరమునకు రసాయనిక ఎరువులు కొనుటకై హైద్రాబాద్ సహకార అపెక్స్ బ్యాంకువారు రు 30 లక్షలు, కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకునకు రు. 6 లక్షలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అప్పు నివ్వగలదు. సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకునకు ప్రస్తుతమున్న రు. 7.5 కోట్ల పరిమిత జమానతును రు. 10 కోట్లకు పెంచగలదు.

## రైల్వే గుమాస్తాకు కఠిన శిక్ష

హైద్రాబాద్, డిసెం 16

విజయవాడలోని దక్షిణ రైల్వే డివిజనల్ సిబ్బంది వ్యవహారాల కార్యాలయంలో గుమాస్తా శ్రీ ఎ.కె. గోవిందరాజు తనపై అధికారులవద్ద తన పలుకుబడిని ఉపయోగించి దక్షిణ రైల్వేలో [illegible] ఉద్యోగపెట్టి కొంతమంది వద్దనుంచి ఒక 25 రూపాయల నుంచి 250 రూపాయలవరకూ లంచాలు తీసుకున్న నేరానికి అతనికి ఆరునెలల కఠినశిక్ష, 200 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో నెల కఠినశిక్ష విధించబడ్డాయి. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసుశాఖ తాలూకు హైదరాబాదు శాఖ ఆ నేరాన్ని దర్యాప్తు చేశారు.

## పార్టీ ప్రమేయం లేకుండా పంచాయతీ ఎన్నికలు

### ఎ. పి. సి. సి. కార్యదర్శి స్పష్టీకరణ

హైద్రాబాద్, డిసెం 16

రానున్న గ్రామ పంచాయత్ ఎన్నికలను అవసరమనుకుంటే పార్టీ ఆధారంగా నిర్వహించుటకు తెలంగాణ యూనిట్ కొన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం అనుమతినిచ్చిందను ప్రతికా వార్తలను ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. "వెంకటరావు ఖండించారు.

డిసెంబర్ 12వ జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో గ్రామ పంచాయత్ ఎన్నికలలో పార్టీ టికెట్‌పై పోటీకాదని తీర్మానించబడినది. సంఘాలు ఇంతవరకు పార్టీ టికెట్‌పై పోటీ చేయవచ్చని యే జిల్లా సంఘానైన అనుమతి ఇవ్వబడినదో అట్టి అనుమతి రద్దు చేయబడినది. ఇకనుంచి ఆంధ్రప్రదేశ్ అంతటా ఒకే పద్ధతి అమలు పరచుటకు, యే గ్రామ పంచాయత్ ఎన్నికలూ పార్టీ టికెట్‌పై పోటీ చేయబడగూడదని పి. సి. సి. చేసిన నిర్ణయం అన్ని జిల్లా కమిటీలకు తెలియజేయబడినది. యీ విషయానికి సంబంధించిన అధికారులు పార్టీ టికెట్ ఎవరికీ యివ్వకుండుటకై కోరబడినారని శ్రీ వెంకటరావు తెలిపారు.

కాంగ్రెసు వారు తమకు నచ్చిన చిహ్నమును ఎన్నుకొని గ్రామపంచాయత్ ఎన్నికలలో పోటీ చేయవచ్చు. కాని యిద్దరు కాంగ్రెసు వాదులు ఒకే స్థానమునకు పోటీ పడకుండ జాగ్రత్త వహించాలని వారుకోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు చేసిన యీ నిర్ణయం సమితి, పరిషత్ పురపాలక సంఘాల ఎన్నికలకు వర్తించదు. ఎ. పి. సి. సి. ఎన్నుకున్న ప్రదేశ్ సివిక్ బోర్డు అవసరం కల్గినపుడు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ ఆదేశానుసారం యీ ఎన్నికలను నిర్వహిస్తుంది.

## అనుమతికై కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి ముఖ్యమంత్రి లేఖ

### మంత్రివర్గ విస్తరణతో విభేదాలు సమసిపోగలవని శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఆశాభావం

### మంత్రి పదవికి పి.సి.సి. నూతనాధ్యక్షుని రాజీనామా

హైద్రాబాద్, డిసెం 16

రాష్ట్ర మంత్రివర్గాన్ని మరో నలుగురు కొత్త సభ్యుల్ని నియమించడంద్వారా వెంటనే విస్తరింపజేయడానికి అనుమతించవలసిందని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి వ్రాశారు.

ఆంధ్రప్రదేశు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన అటవీ మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు నేడు గాంధీభవనంలో జరిగిన విలేఖరుల గోష్ఠిలో యీవిషయాన్ని వెల్లడిస్తూ మంత్రివర్గ విస్తరణవలన రాష్ట్ర కాంగ్రెసుపార్టీలోని విభేదాలు అంతరించగలవని తాను భావించాననీ, తన సలహాపైనే ముఖ్యమంత్రి అధిష్ఠాన వర్గానికి వ్రాశారనీ తెలియజేశారు.

ఈవిషయంలో ఐక్యఫ్రంటు సభ్యులు కొందరు "సర్వేరామంగా" పనిచేస్తున్నట్లు తాను కనుగొన్నానన్నారు.

డిసెంబరు 4వ తేదీన తాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికవడానికి ముందే మంత్రిపదవికి రాజీనామాను ముఖ్యమంత్రికి అందజేశాననీ, యిప్పుడిక తన రాజీనామాపై చర్యతీసుకోవలసినబాధ్యతముఖ్యమంత్రిపైనే ఉందనీ శ్రీ పళ్ళంరాజు వెల్లడించారు.

శ్రీ పళ్ళంరాజుతోసహా ప్రస్తుత మంత్రివర్గ సంఖ్యాబలం పదమూడు. కాంగ్రెసుఅధిష్ఠానవర్గం ముఖ్యమంత్రి కోరినట్లు మంత్రివర్గ విస్తరణకు సమ్మతిస్తే శ్రీపళ్ళంరాజు వైదొలగనున్నందున నూతన మంత్రివర్గం సంఖ్యాబలం 16 అవుతుంది. కాంగ్రెసు అధిష్ఠాన వర్గం 16 కు అంగీకరించకపోవచ్చునే సందేహం తనకున్నదనీ వారు 15 కు సమ్మతించవచ్చునని తన అభిప్రాయమనీ శ్రీ పళ్ళంరాజు అన్నారు.

**శ్రీ సంజీవరెడ్డికి వివరణ**

నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీవెడుతూ బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు విశ్రమించినప్పుడు మంత్రివర్గ విస్తరణకు అనుమతించవలసిందిగా ముఖ్యమంత్రి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి వ్రాసిన విషయాన్ని తెప్పానని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

ఐక్యఫ్రంట్ నాయకులతో తాను జరిపిన చర్చలు మంత్రివర్గ విస్తరణ జరిగితే సంస్థలోని విభేదాలన్నీ సమసిపోగలవనే అభిప్రాయాన్ని తనకు కలిగించినవని అయనన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశం నాటికి విభేదాలన్నీ సమసిపోగలవన్నారు.

మంత్రివర్గంలోనికి కొత్తగా ఎవరిని తీసుకోవాలో నిర్ణయించబడిందా? అని ప్రశ్నించగా తన సహచరుల్ని ఎన్నుకొనే హక్కు ముఖ్యమంత్రికే ఉంటుందని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

**ఫ్రంట్ మంత్రివర్గ విస్తరణను కోరడం లేదనడం నిజంకాదు**

ఐక్యఫ్రంట్ మంత్రివర్గ విస్తరణను కోరడం లేదనీ, ముఖ్యమంత్రి కోరితే కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించి కొత్తమంత్రుల్ని నియమించవచ్చునని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు సరియైనవని కావనీ ఆయన అన్నారు.

డిసెంబర్ 4వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా తాను ఎన్నుకోబడిన తరువాత మంత్రివర్గవిస్తరణసమస్యపై చర్చలు జరపడానికి ముఖ్యమంత్రిని కలవాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రభృతులన్నారు. శ్రీయుతులు ఎన్. సుబ్బారెడ్డి, డా॥ ఎం. చెన్నారెడ్డి, వి. బసవరాజు, గొట్టిపాటి బ్రహ్మయ్య, కె.వి. నరసింగరావు ఆదేరాత్రి ముఖ్యమంత్రి ఇంటికివెళ్ళి ఆయనను కలుసుకున్నారు. ఆ సందర్భంలో శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ నూకల నరోత్తమరెడ్డి కూడ హాజరయినారు.

**మంత్రివర్గవిస్తరణకు అంగీకారం**

ఆ సమావేశంలో ఉండిన ముఖ్యమంత్రి తదితరులు మంత్రివర్గ విస్తరణకు అంగీకరించారు. డిసెంబర్ 7 వ తేదీన కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి యిక్కడికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి యింట జరిగిన సమావేశము మంత్రివర్గ విస్తరణ నిర్ణయము గురించి తాను తెలియజేశాననీ శ్రీ పళ్ళంరాజు అన్నారు. కాని శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గ విస్తరణ భారాన్ని ప్రోత్సహించవలదని తనకు సలహాయిచ్చారన్నారు. విస్తరణ జరిగితే ప్రదేశ్ కాంగ్రెస్‌లోని కలతలన్నీ మంత్రిపదవుల కొరకేనని ప్రజలు భావిస్తారని శ్రీ సంజీవ రెడ్డి అభిప్రాయపడినారు.

డిసెంబర్ 4 వ తేదీ సమావేశానికి తనను కూడ రావలసిందని ముఖ్యమంత్రి కోరారని శ్రీ పళ్ళంరాజు అన్నారు. ఆ రోజున కొంతసేపు చర్చలు జరిపిన తరువాత ముఖాముఖత్వంతో మంత్రులు పరిపాలనాసంబంధమయిన ఉత్తర్వులు యిస్తున్నారని ఫిర్యాదుచేస్తూ ఫ్రంట్ నాయకులు బయటకు వచ్చారు. ఆ ఫిర్యాదుల విషయమై దర్యాప్తు జరపాలని వారు కోరారు.

**ఫిర్యాదులేవి రాలేదు**

ఆ ఫిర్యాదుల వివరాలను తనకు తెలియజేయాలనీ, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మధ్య విభేదాలువస్తే తాను మధ్యవర్తిగావ్యవహరించాలని అంగీకరించబడినట్లు శ్రీపళ్ళంరాజువివరించారు కాని యింతవరకూ నిర్ణీతంగా ఒక్క ఫిర్యాదునుకూడా ఐక్యఫ్రంటువారు తనదృష్టికి తేలేదన్నారు.

డిసెంబర్ 4వ తేదీన మంత్రివర్గ విస్తరణకు ఉభయపక్షాలూ అంగీకరించినతరువాత తనమంత్రివర్గంలో ఎంతమంది, ఎవరుండాలనే విషయాన్ని నిర్ణయించుకొనేహక్కు ముఖ్యమంత్రిదేనని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుఅన్నారు.

**ఎన్నికల కమిటీలో ఖాళీ**

తాను ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడటంవలన ప్రదేశ్ ఎన్నికల కమిటీలో ఏర్పడిన ఖాళీని పూరించే అంశంకూడా చర్చకువచ్చిందని శ్రీ పళ్ళంరాజు అన్నారు. ఈ ప్రశ్నను మూడుమాసాల తరువాత పరిశీలించాలనే తన సూచనకు ఉభయవర్గాలుఅంగీకరించినవనిఆయనన్నారు ఆసమయానికి ఉభయవర్గాలలోని విభేదాలు సమసిపోగలవనే ఉద్దేశంతో అలా సూచించానన్నారు.

డా॥ చెన్నారెడ్డి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కాంగ్రెసు అధ్యక్షుడు హైద్రాబాదునుండి వెళ్ళిపోయిన తరువాత డిసెంబర్ 8 న తనను కలిశారనీ వారు తననడిగిన మొదటి విషయము మంత్రివర్గ విస్తరణకు సంబంధించినదనీ శ్రీపళ్ళంరాజుఅన్నారు ముఖ్యమంత్రి యింట జరిగిన నిర్ణయం అమలుకు పరిచర్యలు గైకొనబడుతున్నవని వారు ప్రశ్నించారు.

**కార్యదర్శులకు పని కేటాయింపు**

ప్రదేశ్ కాంగ్రెసులోని ముగ్గురు కార్యదర్శులకు పనిని విభాగించడం విషయమై వచ్చిన ఫిర్యాదుల్ని ప్రస్తావించి, ఏ కార్యవర్తీ తనను కించపరిచినట్లు భావించరాదనీ, ఆ విధంగా సర్దుబాటు చేయవచ్చుననీ అన్నారు.

**భూసంస్కరణలు**

భూసంస్కరణల విషయమైజాప్యం ఏమీలేదని ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ పళ్ళంరాజు అన్నారు. వ్యవసాయ భూముల పరిమితి బిల్లు ఉభయ శాసన సభలు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి అంగీకారానికిపంపబడింది. దానిని ప్రకటించిన వేదీనుండే అమలు జరపాలని పేర్కొంటూ రాష్ట్రప్రభుత్వానికి బిల్లు తిరిగి పంపబడింది. కాని ఆచరణలోకొన్ని యిబ్బందులున్నందున రాష్ట్రప్రభుత్వం ఆ సూచనకు అంగీకరించలేదు. కేంద్రజవాబుకై ఎదురుచూస్తున్నామని శ్రీ పళ్ళంరాజు అన్నారు.

## ఉభయ సోషలిస్టు పార్టీల విలీనీకరణ

### జాతీయ కమిటీల స్థాయిలో చర్చలు జరగాలని లోహియా

హైద్రాబాదు, డిసెం 16

సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల విలీనానికి జాతీయ కమిటీలు కాన్ఫరెన్సుల స్థాయిలో చర్చలు జరగాలని సోషలిస్టునాయకుడు డా॥ రామమనోహర లోహియా నేడొక ప్రకటనలో పేర్కొన్నాడు. అది జరగకుంటే విలీనానికై సంబంధించిన వదంతులకు పూర్తిగా స్వస్తిచెప్పాలన్నారు.

తాను వ్యక్తిగతంగా విలీనీకరణకు వ్యతిరేకినని, కాని విలీనీకరణపై ఊహాగానాలు హానికరమైనందున ఉభయ పార్టీల చర్చల్ని సూచిస్తున్నానని అన్నారు.

## కాంగో సమస్య పరిష్కారం

### ఘానా అధ్యక్షుడు ఎన్‌క్రూమాచే ప్రతిపాదన

ఆక్రా, డిసెం 16

కాంగోలోని సమిలి దళానికి దృఢమయిన చర్య తీసుకోగల అనుభవజ్ఞుడైన సైనికునికిఇవ్వాలని ఘానా అధ్యక్షుడు డా॥ ఎన్‌క్రుమా గతరాత్రి కాంగో సమస్యా పరిష్కారానికి ఏడు ప్రతిపాదనలు చేస్తూ సూచించారు.

మొబుటుకు ఆయుధసహాయం ఎవరు చేస్తున్నారోకూడ విచారణ జరిపించాలన్నారు. తన ప్రతిపాదనలను అంగీకరించకపోతే కాంగోలో శాంతి భద్రతల్ని నెలకొల్పి లుముంబా ప్రభుత్వము పనిచేయడానికి అవకాశమిచ్చేటట్లు ఆఫ్రికన్ అధిష్ఠానవర్గాన్ని నెలకొల్పాలన్నారు.

## ప్రమాదం తప్పిన బ్రిటిష్ ప్రధాని

లండన్, డిసెం 16

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కామన్సు సభకు వెడుతుండగా ఆయనకారు మరో కారుకు ఢీకొన్నప్పుడు నిన్న రాత్రి ఆయన గాయాలు తగలకుండా బయటపడినారు

రెండుకార్లూ బాగా దెబ్బతిన్నవి.

## బెరుబారి మార్పిడికి ఉద్దేశించిన 2 బిల్లులు

### లోకసభలో నెహ్రూ ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెం 16

బెరుబారిలో సగాన్ని మార్చడంతో సహా భారత-పాకిస్థాన్‌ల మధ్యకుదిరిన సరిహద్దు ఒప్పందాల్ని అమలు జరపడానికి ఉద్దేశించి లోకసభలో ప్రధాని నెహ్రూ నేడు రాజ్యాంగ (9వ సవరణ) బిల్లు, సరిహద్దుల మార్పిడి బిల్లులను ప్రతిపాదించారు. ఈ బిల్లులు ప్రవేశపెట్టబడకుండాచేయడానికి ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

## చేతిపనుల అభివృద్ధికై రాష్ట్రస్థాయి కార్పొరేషన్

### నెలకొల్పాలని రాష్ట్రచేతిపనుల సలహాబోర్డు ఉపసంఘాల సూచన

హైద్రాబాద్, డిసెం 16

అఖిల భారత చేతిపనుల అభివృద్ధి సంఘమువలెనే రాష్ట్రస్థాయిలో ఒకసంఘాన్ని స్థాపించుట చాలా అవసరమని రాష్ట్ర చేతిపనుల సలహాబోర్డు ఉపసంఘములు నిన్న లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌కు సమర్పించిన నివేదికలలో పేర్కొన్నవి.

కేంద్రసంఘస్థాయిలో స్థాపింపబడు రాష్ట్ర చేతిపనుల అభివృద్ధి సంఘం రాష్ట్రమండలి విభిన్న చేతిపనులలో సహకరిస్తూ, ఋణములిచ్చుట, నాణ్యతను నిలుపుట, ఎగుమతిని అభివృద్ధి చేయుట అను అంశాలపై శ్రద్ధచూపు [illegible] తి నాణ్యత ఉత్పత్తి, నిర్మాణ పరిశ్రమ మొదలగు వాటిని వ్యాపార త్మాక నమూనాలని ఉపసంఘ నివేదికలో యుంది

అనుమతించబడినపథకాలనుఅమలు పరచుటలోను వాటికి సంబంధించిన ఇతర ముఖ్యవిషయాలలోను రాష్ట్ర చేతిపనుల సంఘ స్థానంలోను కమిటీ నిర్ణయాలు తీసికోవాలని ఉపసంఘ అభిప్రాయపడ్డది. వివిధ పథకములను పరిశీలించిన పిదప నమూనాలకొరకు కేంద్రాలను ఏర్పాటుచేయుట ముఖ్యమని, అట్టి నమూనాల కేంద్రంనొకటి హైద్రాబాదు నగరములో నేర్పాటు చేసి వివిధ జిల్లాలలో శాఖలను స్థాపించాలని నివేదికలో కోరబడింది.

## ఆఫ్రేషియా రాజ్యాల సేనలపై మొబుటు ఆరోపణ

### అవి కాంగోను కబళింప జూస్తున్నాయట

లియోపాల్డువిల్లి, డిసెంబర్ 16

ఐక్యరాజ్య సమితి అధీనంలో పని చేస్తున్న ఘానా, గినియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్, మొరాకో, ఇండోనేషియా దేశాలన్నీ కుట్రపన్ని తమ దళాల ద్వారా కాంగోను కబళించడానికి ప్రయత్నిస్తున్నాయని లియోపాల్డువిల్లి రేడియోనుండి సమాచారశాఖ వ్యవహారాలు చూస్తున్న కమీషనర్ జనరల్ ప్రకటించాడు.

ఈ ఆరోపణను నిరాకరిస్తూ సమితి అధికారులు తమ అధీనంలోని సేనలన్నీ క్రమశిక్షణతో మెలగుతున్నాయనే వెల్లడించారు.

## ఒకేఅంశంపై మంత్రుల విభిన్న ప్రకటనలు

న్యూఢిల్లీ, డిసెం 16

ఒకే అంశంపై మంత్రులు విభిన్న ప్రకటనలు చేయడంపై నేడు లోకసభలో ఒక కాంగ్రెసు సభ్యుడు పాయింటాఫ్ ఆర్డరును లేవదీస్తూ అందులోప్రకటనను సభ ఆమోదించాలని ప్రశ్నించారు.

వాణిజ్య పరిశ్రమల శాఖ ఉప మంత్రి శ్రీ నరేశ్‌చంద్ర ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వము నిర్వహిస్తున్న సిందీ ఎరువుల ఫ్యాక్టరీ ప్రస్తుతం లాభాన్ని పొందటం లేదన్నారు.

ఆ తరువాత పరిశ్రమల మంత్రి శ్రీ మరుభాయి పాముర్‌ప్రశ్నకు జవాబిస్తూసిందీ ఫ్యాక్టరీ లాభాల్ని గడిస్తున్నదన్నారు.

## ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు

అప్షన్ పథకాలు జనవరి 31 వరకు అందజేయాలని ప్రభుత్వఉత్తర్వు

హైద్రాబాద్, డిసెం 16

వేతన నిర్ణాయక సంఘం విడిచిపెట్టిన కొన్ని స్కేలును లేక యింతవరకే అనుమతించబడిన కొన్ని పదవులను రిజైన్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది. ఈ ఉత్తర్వుప్రకారంలాభంపొందునట్టఉపాధ్యాయులు 1961 జనవరి 31వరకూ నూతన స్కేళ్ళను గురించిన అప్షన్ అందజేయుటకు వ్యవధికల్పించబడింది.

డిసెంబర్ 11 న ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన సభలో పై విషయాన్ని ప్రకటించిన వార్త యింతవరకే ప్రచురింపబడింది.

రు. 154-275; రు. 180-190; రు. 81-180 తెలంగాణా స్కేళ్ళలోను, రు. 85-175 ఆంధ్ర స్కేల్ లోను 1 నవంబర్ 1958 నాటికే పనిచేయుచున్న ఉపాధ్యాయులందరు 1961 జనవరి 31 లోగా అప్షన్ అందజేయవలెనని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ సలహా నిచ్చింది.

ప్రస్తుతం రు. 154-275; రు. 81-180 స్కేళ్ళలోనున్న డ్రాయింగ్, క్రాఫ్టు ఫిజికల్ అధ్యాపకులతోసహా అందరు ఉపాధ్యాయులకు వరసగా రు. 150 280; రు. 75-150 స్కేళ్ళు 25 (1/) వరకే పరిమితం చేయబడినవని, రు. 154-275; రు. 81-180 స్కేళ్ళ ఉపాధ్యాయులు ఉద్యోగ కాలం తీరినంతనే రాష్ట్రాల పునర్విభజన సలహాసంఘ చట్ట ప్రకారం ఒక పాత స్కేలునకు అర్హులైన తెలంగాణ ఉపాధ్యాయులు తప్ప మిగిలిన వారు వరసగా రు. 90-200; రు. 45-120 స్కేళ్ళలోకి రాగలరని సంఘాధ్యక్షుడు వెలువరిచిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

అదేకీతి రు. 130-190 స్కేళ్ళలో పనిచేయు అధ్యాపకులకు 25 శాతమేరకే నూతన స్కేళ్ళు లభించును. ఇంతవరకే రు. 90-200 స్కేలునందు నిర్ణయించబడిన శిక్షణ పొందిన పట్టభద్రులు యీ శాతంలో చేరరు.

మహబూబ్‌నగర్, డిసెం 16

ప్రాంతీయ వర్తక సంఘ కార్యాలయములో శ్రీ త్యాగరాజ జన్మదినోత్సవ కార్యవర్గం ఆధ్వర్యాన సంఘ సంయుక్త సమావేశం శ్రీ గాయంశెట్టి రాంరెడ్డి అధ్యక్షతన జరిగి తృతీయ ఉత్సవాలు 1961 ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో 3 రోజులపాటు జరుపాలని నిర్ణయించారు. ఉత్సవముల నిర్వహణకుగాను మొత్తం తాలూకాలో 8500 రూపాయలు వసూలు చేయుటకు కార్యవర్గం ఆధ్వర్యాన సంఘం సభ్యులతో మాట తీసికున్నారు.

## రాజ్యసభలో అభ్యంతరం

రాజ్యసభ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త బెరుబారిమార్పిడి బిల్లు ప్రతులు రాజ్యసభా సభ్యులకు ఇవ్వకుండానే నిన్న లోకసభసభ్యులకు అంతకుముందే పంజాబ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ శాసనసభాసభ్యులకు అందజేసినందుకు సభాహక్కులు భంగపడినాయని ఆరోపిస్తూ తీర్మానంతేగా సభాపతి డా॥ రాధాకృష్ణన్ ప్రశ్నించేశారు. పార్లమెంటుకి వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా తాము నిబంధనలప్రకారమే ప్రతులను అందజేశామని తెలిపారు.

## రాష్ట్ర పశు ప్రదర్శనం

హైద్రాబాదు, డిసెం 15

రాష్ట్ర పశుప్రదర్శనం, 1961 జనవరి 3, 4వ తేదీలలో పశుపోషణ శాఖ ఆధ్వర్యాన జామాబాదులో జరుగుతుంది.

హైద్రాబాదు జిల్లా పశు ప్రదర్శనం 1960 డిసెంబరు 17, 18వ తేదీలలో నిజామాబాదులో జరుగుతుంది.

పశుసంపదకం, పాడి అభివృద్ధి మొదలయిన వాటి ప్రాముఖ్యమును రైతులు, పశుసంపదకంద్రాల తదితరులు గుర్తెరుగునట్లు కేంద్ర, పశుపోషణ రంగంలో అమలుపరుగుతున్న విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వారికి తెలియజేయడమే యీ ప్రదర్శనం లక్ష్యం.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, డిసెంబరు 18వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు బహుమతులు అందజేశారు.


ప్రస్తుత డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్, ఖమ్మం

శ్రీఅహ్మద్ అబ్దుల్ బషీర్‌ఖాన్ గారు

ఇట్లు వ్రాయుచున్నారు: నేను రెండవ పారి 15 సంవత్సరముల తర్వాత డా॥ ఎస్. ఎం. బుఖ్మాన్ గారితో నా కంటిపరీక్ష చేయించుకొని కంటితోడు తీసుకుంటిని. వీరి తండ్రిగారి కాలమునుండి అనగా సుమారు 25 సంవత్సరముల నుండి వీరి కస్టమర్‌ను వీరి తండ్రిగారి వలెనే వీరును చాలా నమ్మకస్తులు. అనుభవశాలి. ప్రజలకు నిజమైన సేవ చేయవలెనను కుతూహలము గలవారు నేను నా మాతృదేశ ప్రజలతో ఆశించునదేమన డాక్టర్ గారి నుండి తప్పక సేవ పొందగలరని కోరుచున్నాను.

సం॥
18-1-59.



ప్రకటన

ఇందు మూలముగా తెలియచేయునదేమనగా కాకారంనివారు కవాడి గూడెం హైద్రాబాదులో గల సర్వే నెం 111 గల ఒక యకరం 15గుంటల భూమి శ్రీబురాముల్లయ్య వద్దు మల్లయ్యగారివద్ద కవాడిగూడెం హౌసింగ్ సొసైటి తరపునుండి కాల్దెస్వామి గారు కొనుటకు సొసైటి తరపునుండి ప్లాట్లు కొన్నవారు రిజిస్ట్రి చేయించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. భూమి విషయములో ప్రజలకేగాని, ప్రభుత్వమునకేగాని అభ్యంతరము ఉన్నయెడల వారము దినములలో మాకు తెలుపగలరు. అటుతర్వాత ఎవరి అక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు
బాల్దెస్వామి
శ్రీమల్లికార్జున దేవస్థానంవారు
కార్యదర్శి కవాడిగూడ
హౌసింగ్ సొసైటి భూలోకపురం,
సికింద్రాబాద్.



నేటిరాత్రి నేటిరాత్రి

దేవదాస్

(తెలుగు)
(కొత్త ప్రింటు)

తా॥ నాగేశ్వరావు, సావిత్రి.

మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-0, 9-30.

ఉదయశ్రీ విడుదల.

(Nima)



6 వ సంయుక్తవారము
రిపబ్లిక్ ఫిల్మ్స్

కోహినూర్

అశోక్ అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు:
3-15, 6-30, 9.45 గం॥

జమ్‌ఉద్‌మహల్

హైద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు:
12-15, 3-15, 6-3 , 9-45 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

నైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్‌చే విడుదల.


శార్వరినామసం॥ మార్గశిర బ॥ చతుర్దశి
రా 7-46 అనూరాధ ప 1-50
రా వ 8-49 ము: 8-14 వరకు
(శాలివాహన శకము: 28-9-1882)
1960 డిసెంబరు 17 శనివారము

"చేసిన దానికి మారుగ జేసినం బగయంతతోడ జెడుఁగాక గుణుల్ డాసిన నమ్మేలు విడిచి దోసముఁ బట్టుదురె యెట్టి తుచ్ఛులుఁ జతురా."

—భారతము. (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్. నెం 35280

1960 డిసెంబర్ 17

శనివారము


## వరదలు- కరువు- నివారణ చర్యలు

గడచిన వారము ముగిసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభల సమావేశాలలో వరదలను, కరువును నివారించుటకు తీసికొనవలసిన శాశ్వత చర్యలనుగూర్చి పలువురు సభ్యులు ఉద్ఘాటించియున్నారు. ప్రభుత్వ పక్షాన చేయబడిన ప్రకటనమీద జరిగిన చర్చ సందర్భమున యీ ఉద్ఘాటన జరిగినది. ప్రతి సంవత్సరము వరదలు పొంగి పొరలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపారమైన నష్టమును కలిగించుచున్నవి. కరువు కాటకాలు యేదో యొక ప్రాంతమున తప్పక సంభవించుచున్నవి. అతివృష్టి లేక అనావృష్టి యీ కరువుకు కారణమగుచున్నవి. ఒక్క సంవత్సరము పంటలు చక్కగా పండినచో మూడు, నాలుగు సంవత్సరాలు పంటలు యేదో యొక కారణాన నష్టపడుచున్నవి. ఈ సంవత్సరము మిడతలు పంటలకు అపారమైన నష్టమును కలిగించినవి. పురుగు పట్టి పంటలు చెడిపోవటకూడ మన రాష్ట్రములో యెక్కువగా జరుగుచున్నది. ఈ కారణాలతోపాటు పశువుల వ్యాధులనుకూడ పేర్కొనవలసి యుండును. ఈ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహించినప్పుడే కరువు నివారణ సాధ్యము కాగలదు. ముఖ్యముగా వెనుకబడిన తెలంగాణ ప్రాంతములో కరువు బాధ అత్యంత నష్టదాయకముగానున్నది. అన్ని పంటలు ప్రతి సంవత్సరము సక్రమముగా పండుట తెలంగాణ ప్రాంతములో చాల తక్కువగా సంభవించు పరిస్థితి.

ప్రభుత్వ పక్షాన ప్రకటన గావించిన రెవెన్యూ మంత్రిగారు వరదల వలన సంభవించిన నష్టమును చక్కగా వివరించియున్నారు. వారు శాసనమండలిలో గావించిన ప్రకటనలో ".....ఇటీవల రాష్ట్రములో సంభవించిన వరదల వలన నూరు పశువులు నాశనమైనవి; రెండు వేల రెండు నూర్ల యిండ్లు కూలిపోయినవి; ముప్పదివేల యెకరాల భూమిలోని పంట మునిగిపోయినది; ఇరువది యెనిమిది రోడ్లు శిథిలమైనవి; ఎనుబది పెద్ద చెరువులు, రెండు నూర్ల చిన్న చెరువులు గండ్లు పడి తెగిపోయినవి" అని తెలిపినారు. ఇటువంటి ప్రకటనలే శాసనసభలో వ్యవసాయ మంత్రిగారు గావించియున్నారు. కరువు, వరదలవలన నష్టపడిన ప్రజలకు ప్రభుత్వము సత్వరమైన సహాయము గావించగలదని యీ సందర్భమున జరిగిన చర్చకు సమాధానము నిచ్చుచు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి గారు ప్రభుత్వ పక్షాన వాగ్దానము గావించియున్నారు. మొత్తముమీద రాష్ట్రములో ప్రతి సంవత్సరము యెక్కడనో యొక చోట వరదలు, జామము సంభవించి అపారమైన నష్టము కలుగజేయు పరిస్థితిని నివారించుటకు ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధను తీసికొనుటకు నిర్ణయించుట సంతోషకరమైన సంగతి. శాసన సభలలో చర్చ సందర్భమున సభ్యులు గావించిన సూచనలను ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించి వాని అమలు విషయమై ఆలోచించగలదని ఆశించవచ్చును.

ప్రభుత్వము యీసందర్భమున యిప్పటి వరకు కొన్ని చర్యలను తీసికొనినది. ఈ చర్యలను శాసన సభలో వివరించుటగూడ జరిగినది. రోడ్ల నిర్మాణము, చిన్న నీటి వనరుల అభివృద్ధి, తకావి అప్పుల సదుపాయము, సరస ధరలదుకాణాల యేర్పాటు మొదలైనవి యీ చర్యలలో ముఖ్యమైనవి. చిన్న నీటి వనరుల అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధను తీసికొనినచో చాల లాభము కలుగగలదని యీ సందర్భమున కొందరు సూచించియున్నారు. ఈ విషయమై యింతకు పూర్వము మేము పలుమారు ఉద్ఘాటించియున్నాము. చిన్న నీటి వనరులను సక్రమముగా అభివృద్ధి గావించినచో మన యీతిబాధలు చాలమట్టుకు తొలగిపోయి ఆహారోత్పత్తిలో ప్రశంసనీయమైన పెరుగుదల సంభవించగలదు. తెలంగాణములో చిన్న నీటి వనరుల అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలసిన ఆవశ్యకత కలదు. వీనితోపాటు పోచంపాడు ప్రాజక్టు సత్వర నిర్మాణము వెనుకబడిన జిల్లాలలో ఋణ నివారణకు మిక్కిలి ప్రయోజనకారి. తకావి ఋణాలు అర్హులైనవారికి మాత్రమే లభించు సదుపాయము జరుగవలసియుండును. ఫామిన్ కోడు సక్రమ పరిశీలించి నిర్దిష్టమయిన ఋణ నివారణ విధానమును రూపొందించవలసి యుండును. తాత్కాలికమైన సహాయ చర్యలతోపాటు శాశ్వత నివారణ చర్యలను తీసికొనవలసియుండునని శాసన సభలలో పలువురు సభ్యులు గావించిన సూచన ప్రభుత్వము ఆమోదించినది. ఈ విషయమయి నిర్ణీత పథకము ప్రకారము సమర్థవంతమైన కృషి జరుగవలసియుండును.

...—

## ఇంగ్లీషు పద్ధతిలో హిందీని వృద్ధి చేయాలి

రాష్ట్రపతి డా॥ ప్రసాదు ఉద్బోధ

అహ్మదాబాద్, డిసెం 16

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీవేళ గుజరాత్ విద్యాపీఠ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ హిందీ అఖిల భారత భాషగా రూపొందాలంటే దానికి అఖిలభారత ప్రాతిపదిక ఏర్పడాలని అన్నారు.

ఇంగ్లీషుభాష ఎలా యితరభాషా అనేక పదాలకు నూతన స్వరూపాన్ని యివ్వగలిగి దో అలాగే హిందీకూడా తయారు కావాలని రాష్ట్రపతి ఆశించారు. హిందీ భాషా జ్ఞానాన్ని అలవరుచుకోడంలో హిందీతర ప్రాంతవాసులైనా తమ ప్రాంతీయాలను వాడినప్పుడు వాటిని హిందీ భాషలో యిముడ్చుకోగలుగాలని కూడా రాష్ట్రపతి అన్నారు.

ఈ దృక్పథంతో పనిచేసి హిందీవాదులు ఇతర ప్రాంతీయ భాషలతో సహకరిస్తూ హిందీని సుసంపన్నం చేయగలరని డా॥ రాజేంద్రప్రసాద్ ఆశించారు.



# నిర్మాణ కృషికి పునాదులు కార్మికులు

## ఎల్లాపురంవద్ద మంజీరపై వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీఅల్లూరి ఉద్బోధ

ఎల్లాపురం, డిసెంబర్ 16

"నిజమైన జాతి నిర్మాతలు కార్మికులే. వారిని మనం అభినందించాలి" అని నిన్న ఎల్లాపురంవద్ద మంజీరానదిపై నిర్మింపబడిన వంతెనకు ప్రారంభోత్సవం జరుపుతూ పి. డబ్ల్యు డి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు గారు ఈ హైలెవెల్ వంతెన నిర్మాణానికి 6 26లక్షలు ఖర్చయింది

తమ శక్తియుక్తులన్ని వినియోగించి ప్రయోజనకర కార్యాలను సాధిస్తూ కార్మికులు జాతి నిర్మాతలవుతున్నారని శ్రీఅల్లూరి వివరించారు. దేశంలో ఏనిర్మాణ కృషికైనా పునాదులు కార్మికులేనని ఆయన ఉద్ఘాటించారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రసంగిస్తూ 805 కోట్ల రాష్ట్రతృతీయ ప్రణాళికతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి నుద్దేశించి 205 కోట్ల ధనం పి. డబ్ల్యు డి.కి కేటాయించామని ప్రకటించారు. ఈవంతెన నిర్మాణంలో ఖర్చును 10 లక్షలనుండి 7 లక్షలకు తగ్గించినందునకాయన అధికారుల్ని అభినందించారు.

ఈవంతెన ద్వారా మెదక్ నుండి జహీరాబాద్, నారాయణఖేడ్ తాలూకాలకు రాకపోకల సౌకర్యం ఏర్పడింది.

## మాస్టర్ తారాసింగును విడుదల చేయాలట

పంజాబ్ కమ్యూనిస్టుపార్టీ కోర్కె

జలంధర్, డిసెం 16

మాస్టర్ తారాసింగ్‌ను నిర్నిర్బంధంగా విడుదల చేయాలనీ భాషా రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై కేంద్ర ప్రభుత్వ దృక్పథంమారాలనీ కమ్యూనిస్టుపార్టీ పంజాబ్ యూనిటీ ఒక తీర్మానంలో కోరింది. పంజాబ్ సూబాకై జరుపుతున్న ఉద్యమంలో మత రాజకీయాల్ని చొరనివ్వరాదని కూడా శిరోమణి అకాలీదళ్‌కు విజ్ఞప్తి చేయబడింది. నిషేధాజ్ఞలు తొలగించాలనీ అందరు అకాలీ ఖైదీల్ని విడుదలచేయాలనీ కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

ఇకేఫ్ ప్రాంతంలో రోడ్డు రవాణాకు సంబంధించిన వ్యవస్థీకరణ, ఆర్థిక సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించడానికి ఇకేఫ్ కార్యాలయం సంకల్పించిందని ఆయన చెప్పారు. 1959 లో భారత ప్రభుత్వం ఆహ్వానం మీద ఇకేఫ్ ఆధ్వర్యాన తొలిసారిగా ఆసియాలో రహదారుల భద్రత వారోత్సవం జరిగింది 1961 లో ఫిలిప్పిన్స్‌లో ఇటువంటి వారోత్సవాన్ని రెండవసారి జరపాలని సంకల్పించారు.

ఆస్ట్రేలియా, భారత దేశం బ్రిటన్ల సహకారంతో ఇకేఫ్ పాఠశాలల ఉపయోగార్థం ఒక హైవే సేఫ్టీ మాన్యూలు ముసాయదాను తయారు చేసింది. 1957 లో టోకియోలో హైవే సేఫ్టికి సంబంధించిన రవాణా, ఇంజనీరింగు, విషయాలపై జరిగిన విద్యార్థిష్ఠిలో సాంకేతిక చర్చల ఫలితంగా ఈ మాన్యూలు రూపొందింది.

ఇకేఫ్ నిర్వాహక కార్యదర్శి నివేదికలో ప్రతిపాదించబడిన అంశాలు కాక, ఆసియా దేశాలకు అవసరమైన విదేశీ నిపుణులు, విదేశీ సహాయం గురించి, రోడ్ల నిర్మాణం గురించి నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను గురించి ఈ ఉపసంఘంలో చర్చించారు.

## ఆసియాలో అంతర్జాతీయరహదారి

ఇకేఫ్ తలపెట్టిన కార్యక్రమం

బాంకాక్, డిసెం 16

సైగాన్, సింగపూరు మొదలు టర్కీదాకా సుమారు 80,000 మైళ్ళ మేరకు అంతర్జాతీయ రోడ్డు నిర్మాణానికి సమితి ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక కమిషన్ తాలూకు రహదారుల ఉపసంఘం ఈ వారం జరిపిన చర్చల ఫలితంగా దోహద మేర్పడింది. ఈ ఉపసంఘం అయిదవ సమావేశం ఖాట్మండు (నేపాల్) లో ఇటీలనే సమాప్తమైంది.

నేపాల్ ఉప ప్రధాని శ్రీ సుబర్నా మెంషేర్ ఈ సమావేశాలకు ప్రారంభోత్సవము జరిపారు. ఇకేఫ్ ప్రాంత దేశాలనుంచి, బయటి దేశాలనుంచి 16 దేశాల రహదారుల నిపుణులు హాజరైనారు. ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణం, రవాణా వ్యవహారాల ఆసియా అంతర్జాతీయ రహదారి, రహదారులకు పెట్టుబడి, హైవే అడ్మినిస్ట్రేషన్, ఇంకా ఇకేఫ్ ప్రాంతంలో రహదారుల అభివృద్ధికి సంబంధించిన పలు నివేదికలను పరిశీలించటం జరిగింది.

ఇకేఫ్ నిర్వాహక కార్యదర్శి ఊనైయున్ అంతర్జాతీయ రహదారి నిర్మాణ పథకం ఆచరణ విషయంలో గత సమావేశం నాటినుంచి కొంత పని జరిగిందని ఈ నిపుణులకు చెప్పారు. ఈ రహదారిని ఏ మార్గాన ఏ ఏ ప్రాంతాలగుండా నిర్మించాలో నిర్ణయించటం జరిగింది. రస్తాలు, వంతెనల నిర్మాణానికి సంబంధించిన నమూనాలు పూర్తయినవి ఇప్పుడు ఉన్న రోడ్లను అంచెల వారీగా అభివృద్ధి పరచటానికి అంగీకారం కుదిరింది. ఒకే రకపు రోడ్డు గుర్తులు, సిగ్నళ్ళకు సంబంధించిన కోడ్‌ను రూపొందించారు. దీనిని నిపుణులు ఏకగ్రీవంగా ఆమోదించారు, ఇప్పుడు దీనిని ఇకేఫ్ ప్రాంత ప్రభుత్వాలకు ఆమోదానికి పంపటం జరిగింది. దీనిని అమలు పరచటం వల్ల దేశాల సరిహద్దులు దాటేటప్పుడు రవాణా సాఫీగానూ, క్షేమంగానూ ఉంటుంది.

నిపుణుల బృందాలు ప్రయోజనకరమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కాని కొన్ని దేశాలలో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అంతర్జాతీయ రహదారికి కలిపే రోడ్ల మరమ్మతు, నిర్మాణం విషయంలో పని కొంత మందకొడిగా సాగుతున్నది అన్నారు శ్రీ ఊనైయున్. ఈ పథకం ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నదో పరిశీలించి దీన్ని సత్వరమే అమలు జరపటానికి తగిన చర్యలు సూచించవలసిందిగా ఆయన ఈ ఉపసంఘాన్ని కోరారు.

## నేపాల్ సంఘటనపట్ల శ్రీనెహ్రూ విచారం

న్యూఢిల్లీ, డిసెం 16

నేపాల్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ ప్రయోగం అపజయం పొందినందుకు యీవేళ ప్రధాని నెహ్రూ తనవిచారాన్ని వ్యక్తం చేశారు.

ఈవేళ పత్రికావిలేఖరులు నేపాల్ సంఘటనపై వ్యాఖ్యానించవలసిందని కోరగా "సంపూర్ణసమాచారం తెలియనిదే ఏమి చెప్పగలను. ప్రజాస్వామ్య విధానం అపజయం పొందడం విచారకరమనిమాత్రం అనగలను" అన్నారు.

జాతీయ ఉత్పాదక మండలి అధ్యక్షుడైన ఏర్పాటైన భారతపారిశ్రామిక నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ అంతకు మునుపు ప్రధాని నెహ్రూ నేపాల్ సంఘటనను ఇతర ప్రపంచ సంఘటనలను ప్రస్తావించారు.

వార్తాపత్రికల తెరిస్తే చాలు, నేపాల్‌లో ఏదో జరిగిందనీ, ఇథోపియాలో విప్లవమనీ, కాంగోలో కల్లోలమనీ, అల్జీరియాలో ముసలమనీ, లావోస్‌లో యుద్ధమనీ అన్నీ ఇలాంటి వార్తలే ఎన్నో కనిపిస్తాయి. మనం జీవిస్తున్న ప్రపంచం స్థిర ప్రపంచం కాదని మనం గ్రహించాలి అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ పరిస్థితుల్లో భారతప్రజలు చాలా జాగ్రత్తతో సుశిక్షిత మేధతో అన్ని విషయాలూ కూలంకషంగా ఆలోచించుకొని ప్రవర్తించాల్సి ఉంటుందని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

## అల్జీరియాలో సమితి ఆధ్వర్యంలో రిఫరెండం

న్యూయార్క్, డిసెంబర్ 16

అల్జీరియాలో ఐక్యరాజ్య సమితి అధీనంలో రిఫరెండం జరిపించాలన్న ఆఫ్రోఏషియా రాజ్యాల ముసాయిదా తీర్మానానికి అవసరమైన మూడింట రెండువంతుల మెజార్టీని సమితి రాజకీయ సంఘం మంజూరు చేసింది.

మొత్తము తీర్మానంపై ఓటింగ్ కైకొనగా అనుకూలముగా 48 ఓట్లు, వ్యతిరేకంగా 20 ఓట్లు వచ్చాయి. 28 రాజ్యాలు తటస్థంగా ఉన్నాయి.

అంతకు మునుపు పేరావారీగా ఓటింగ్ తీసుకోబడి ప్పుడు సమితి అధీనంలో రిఫరెండం జరగాలని ఉన్న పేరాకు మూడింట రెండువంతుల మెజార్టీ రాలేదు. సరిఓటింగ్‌లో యీ మెజార్టీ లభించింది.

# యూనివర్సిటీలకు ఋణాలుచేసే అధికారం

## కల్పిస్తూ వచ్చే అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రతిపాదనకు మంత్రిమండలి నిర్ణయం

హైద్రాబాద్, డిసెంబరు 16

యూనివర్సిటీలు తమ ఆస్తుల సెక్యూరిటీపై ఋణాలు సేకరించుకోడానికి అధికారాలిచ్చే బిల్లు నొకదానిని శాసనసభలో ప్రవేశ పెట్టడానికి యీవేళ ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్ణయించింది.

బిల్లు సిద్ధముగానే ఉందనీ యీ మారు జరిగే శాసనసభా సమావేశములో ప్రవేశపెట్టబడుతుందనీకూడా సమావేశానంతరము ఒక అధికార ప్రతినిధి తెలిపారు.

పెట్టుబడులు అవసరమయ్యే పథకాలకుగానుయూనివర్సిటీలకు ఋణాలివ్వడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ సిద్ధముగానే ఉన్నప్పటికి ఋణాలు చేసేహక్కు ప్రస్తుతము యూనివర్సిటీలకులేదు. ఈబిల్లుద్వారా ఆహక్కు యూనివర్సిటీలకు కల్పింపబడుతుంది.

### మంత్రివర్గఉపసంఘ నియామకం

ఇటీవలగా రాష్ట్రప్రభుత్వానికి అందజేయబడిన వరిపాలనా సంస్కరణల సంఘ నివేదికను పరిశీలించే నిమిత్తము రాష్ట్రమంత్రిమండలి యీవేళ ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘములో శ్రీయుతులు ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి, ఆర్థికమంత్రి కాసుబ్రహ్మానంద రెడ్డి, ప్లానింగ్ మంత్రి పి. రంగారెడ్డి, వ్యవసాయ మంత్రి ఎన్. రామచంద్రారెడ్డి, ఎక్సయిజుమంత్రి కొండా లక్ష్మణ్ ఉన్నారు.

## రాడార్ సూత్నవిజయం

మాస్కో, డిసెంబరు 16

ప్రపంచంలో ఏప్రాంతంనుండైనా "చిత్రాన్ని" యిప్పుడు రాడార్ తెరపై చూడవచ్చును. సోవియట్ శాస్త్రజ్ఞుడు నికోలై కబనోవ్ చేసిన పరిశోధనల ఫలితమిది.

ఇంతకు పూర్వం రాడార్ 1000 కిలోమీటర్ల (625 మైళ్ళు) దూరంలోపలవున్న వాటిని మాత్రమే చూడగలిగేది. అంతకు మించిన దూరంలో వున్న వస్తువుల చిత్రాన్ని రాడార్ పైకి తీసుకురావడం అసాధ్యమని భావించారు ప్రవీణులు.

నికోలై కబనోవ్ యీసిద్ధాంతాన్ని త్రోసివుచ్చి ఎంతదూరంలో వున్న చిత్రాన్నయినా రాడార్ తెరపైకి తీసుకురావచ్చునని పరిశోధనల ద్వారా నిరూపించారు.

రేడియో కమ్యూనికేషన్లను అభివృద్ధిచేయడానికీ, ప్రపంచ స్థాయిలో టెలివిజన్ ప్రసారాలను సాగించడానికీ, విద్యుత్సంబంధ పరిశోధనకూ, ఈ నూతన శాస్త్రవిజ్ఞాన సిద్ధాంతం వీలు కలిగిస్తుంది రేడియో ప్రసారాలలో సంభవించే అంతరాయాలను కూడా బాగా తగ్గించవచ్చును.

## ముగ్గురు రాష్ట్రపౌరులకు కేంద్రార్థికమంత్రి అభినందన పత్రాలు

పొదుపు ఉద్యమం వసూళ్ళలో అధిక్యం

హైద్రాబాద్, డిసెంబర్ 16

జాతీయ పొదుపుఉద్యమ వసూళ్లు అధికంగా సాధించినందుకు ముగ్గురు రాష్ట్ర పౌరుల్ని ప్రశంసిస్తూ కేంద్రార్థిక మంత్రి పంపిన అభినందన పత్రాలను యీఉదయము సెక్రెటేరియట్ కమిటీ హాలులోజరిగిన సమావేశంలో రివెన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎం. ఉన్నికృష్ణన్ వారికి అందజేశారు.

అభినందన పత్రాలు అందుకొన్నవారు వీరు: మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకట సుబ్బయ్య చౌదరి, కడపజిల్లాలోని సిద్ధాంతం పంచాయతీ సమితిఅధ్యక్షులు శ్రీరమణారెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీమతి చేలాబ్రహ్మ.

జాతీయ పొదుపుఉద్యమపు రాష్ట్రీయ సలహా సంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎ. శ్యామలాదేవి యీసమావేశానికి అధ్యక్షతవహించారు. అభినందన పత్రాలు పొందినవారిని ఆమె ప్రశంసిస్తూపిరు ఇతరులకు ప్రోత్సాహకులుగా, మార్గదర్శకులుగా ఉండాలని కోరారు.

గతసంవత్సరంకూడా అనంతపూర్ నెల్లూరు జిల్లాలకు చెందిన ఇద్దరికి ఇలాగే అభినందన పత్రాలివ్వబడ్డాయి.

జాతీయ పొదుపు ఉద్యమపు వసూళ్లలో దక్షిణాది రాష్ట్రాలన్నింటా ఆంధ్రప్రదేశ్ దే అగ్రస్థానమనీ 9 కోట్ల టార్జెట్‌లో 3.52 కోట్లు వసూలు చేయబడిందనీ శ్రీమతి శ్యామలాదేవి తెలిపారు. జాతీయ పొదుపు ఉద్యమ ప్రచారానికై మంజూరైన 81వేలలో 87 వేలు యిప్పటికి ఖర్చుచేయబడినట్లుగా అన్నారు.

అభినందన పత్రగ్రహీతలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్లో జేబుదొంగతనం

హైదరాబాద్, డిసెంబర్ 16

గత బుధవారమునాడు కోహిర్ మున్సిపాల్టీ అధ్యక్షుడు శ్రీలింగారెడ్డి వద్ద ఎవరో రు. 400 దొంగిలించారు. కోహిర్ నుండి హైదరాబాద్‌కు ఆయన రైల్లో ప్రయాణం చేస్తుండగా ఈచోరి జరిగినదట.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికారప్రతినిధులుహాజరగుటకు అనుమతించబడుదురు.

| వ. నెం. | పనుల పేర్లు | కంట్రాక్టు పద్ధతి | బయానా ధనం మొత్తము | అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావతు | పని పూర్తిచేయవలసిన కాలపరిమితి | టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా | టెండర్లు స్వీకరించు తేది | టెండర్ల అమ్మకపు తేది |
|---|---|---|---|---|---|---|---|---|
